1 St
Happy Work Anniversary.
Year

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN
RK

సంపుటి : 03 సంచిక : 134
శుక్రవారం 22 మే 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## 'మావిగన్'ను ప్రతిపాదించింది అందుకే



స్కాముల కోసమే చంద్రబాబు అమరావతి అంటున్నారన్న జగన్
కేసీఆర్ రూ. 615 కోట్లతో అత్యాధునిక సచివాలయాన్ని కట్టారని ప్రశంస
'మావిగన్'కు రాష్ట్ర ప్రజలు మద్దతు పలికారని వ్యాఖ్య

2

## కువైట్‌లోని తెలుగు మహిళకు అండగా ప్రభుత్వం..

- సురక్షితంగా రప్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- కువైట్‌లో వేధింపులకు గురవుతున్న తిరుపతి జిల్లా మహిళ
- సెల్ఫీ వీడియో ద్వారా ప్రభుత్వానికి సాయం కోసం విజ్ఞప్తి
- తక్షణం స్పందించి రప్పించాలని ఆదేశించిన సీఎం చంద్రబాబు,
- భారత రాయబార కార్యాలయంతో ఏపీఎన్ఆర్టీ సంప్రదింపులు
- ఘటనకు బాధ్యులైన ఏజెంట్లపై విచారణకు సీఎం ఆదేశం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 21)
కువైట్‌లో వేధింపులకు గురవుతూ, స్వదేశానికి రాలేక ఇబ్బంది పడుతున్న తిరుపతి జిల్లా మహిళ భాగ్యవతి విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణం స్పందించారు. ఆమెను వీలైనంత త్వరగా, సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.వివరాల్లోకి వెళ్తే, తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ గ్రామానికి చెందిన భాగ్యవతి ఉపాధి నిమిత్తం ఈ ఏడాది ఫిబ్రవరిలో కువైట్ వెళ్లారు. అక్కడ గృహ సహాయకురాలిగా పనిచేస్తున్న ఆమెను యజమానులు శారీరకంగా, మానసికంగా తీవ్రంగా వేధిస్తున్నారని, తిరిగి పంపించమని అడిగితే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తూ ఆమె సెల్ఫీ వీడియో ద్వారా తన ఆవేదనను తెలియజేశారు. ఈ వీడియో సోషల్ మీడియా ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి వచ్చింది.దీనిపై వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు, ఏపీ ప్రవాసాంధ్రుల సంస్థ (ఏపీఎన్ఆర్టీ) ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలతో ఏపీఎన్ఆర్టీ అధికారులు కువైట్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరిపి, భాగ్యవతిని స్వదేశానికి తీసుకొచ్చే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ ఘటనకు కారణమైన ఏజెంట్ల పాత్రపై విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా ముఖ్యమంత్రి ఆదేశించారు. మిగతా 2లో

## ప్రవాసాంధ్రులకు ఏపీఎన్ఆర్టీఎస్ సేవలు భేష్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 21)
ప్రవాసాంధ్రుల కోసం ఏపీఎన్ఆర్ టీఎస్ అందిస్తున్న సేవలను తెలంగాణ ఎన్ఆర్ఐ సలహా కమిటీ పరిశీలించింది. తాడేపల్లిలోని కార్యాలయంలో ఎన్ఆర్ఐ వ్యవహారాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీఎన్ఆర్ టీఎస్ అధ్యక్షుడు మిగతా 2లో

## ఏపీలో భవన నిర్మాణ కార్మికులకు గుడ్‌న్యూస్.. పథకాలు పునరుద్ధరణ



కార్మికులు, యాజమాన్యం రెండు కళ్లలా చూస్తామన్న మంత్రి సుభాష్
భవన నిర్మాణ కార్మికులకు నిలిచిన సంక్షేమ పథకాల పునరుద్ధరణ
వివాహ కానుక, ప్రసూతి సహాయం వంటి పథకాలు తిరిగి ప్రారంభం

2

## పాక్ నరమేధ చర్యలను ఎండగట్టిన భారత్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 21)
అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌పై నిందలు మిగతా 2లో

## మూడో యుద్ధానికి ట్రంప్ సిద్ధమా.. ఇరాన్ తర్వాత టార్గెట్ క్యూబానేనా..




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 21)
ఇరాన్‌తో యుద్ధంలో దెబ్బతిన్న అమెరికా ఇప్పుడు క్యూబాను సైనికపరంగా లొంగదీసుకోవాలనే లక్ష్యంతో పావులు కదుపుతోంది. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు, చర్యలు ఈ విషయాన్ని బలపరుస్తున్నాయి. కరేబియన్‌లోకి మిగతా 2లో

## కార్యకర్తే అధినేత.. మహానాడులో ఇది ప్రతిబింబించాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 21)
తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన పొలిట్‌బ్యూరో సమావేశం ముగిసింది. ఈ భేటీలో మహానాడు నిర్వహణ ప్రధాన అజెండాగా చర్చ జరిగింది. దీనికి సంబంధించిన పలు అంశాలపై పార్టీ నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. "కార్యకర్తే అధినేత అనేది మహానాడులో ప్రతిబింబించాలి. మహిళలకు తెదేపా ఇస్తున్న ప్రాధాన్యం అందరికీ అర్థమయ్యేలా చాటాలి. సంప్రదాయ ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాలి. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు పార్టీ ఆవిర్భావం నుంచీ వెన్నుదన్నుగా ఉన్నారు. వారి అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉందనే సందేశం స్పష్టంగా వెళ్లాలి. హైబ్రిడ్ విధానంలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలి. ఉదయం 9 గంటల నుంచే కార్యక్రమాలు ప్రారంభిద్దాం. ప్రతి వక్తా తమకు కేటాయించిన అంశంలో విషయం సూటిగా చెప్పాలి" అని సీఎం సూచించారు. మహానాడులో ప్రవేశపెట్టే 19 తీర్మానాలకు పొలిట్‌బ్యూరో ఆమోదం తెలిపింది.

## ఆ ప్రాజెక్టులు గ్రౌండింగ్‌కు వెళ్లేలా చర్యలు చేపట్టాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 21)
విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు, రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ)లో ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నారా లోకేశ్ నేతృత్వంలోని కమిటీకి ఎంవోయూలు, ప్రాజెక్టుల పురోగతిపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఎస్ఐపీబీ ద్వారా ఇప్పటికి రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులతో 282 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని చంద్రబాబు గుర్తుచేశారు. వీటిలో 114 ప్రాజెక్టులు గ్రౌండ్ అయినట్టు సీఎంకు మంత్రుల కమిటీ ఛైర్మన్ నారా లోకేశ్ వివరించారు. భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులకు అనుమతులు, భూ కేటాయింపులతో పాటు మిగిలిన ప్రాజెక్టులు గ్రౌండింగ్‌కు వెళ్లేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. సమావేశానికి సీఎస్ సాయిప్రసాద్, మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్‌తో పాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## జగన్ మూర్ఖత్వపు నిర్ణయాలతో మావిగన్ అంటున్నారు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 21)
గుంటూరు నాగార్జున వర్సిటీ దగ్గర రాజధాని నిర్మించాలని జగన్‌కు ఆనాడే చెప్పానని మాజీ మంత్రి, జనసేన నేత బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ కారణంగానే తాను ఓడిపోయానని, వ్యక్తిగత కారణాల వల్ల కాదన్నారు. పార్టీని అభివృద్ధి చేయడం మిగతా 2లో

## విశాఖలో 3 కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 21)
విశాఖలో మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధికి సంబంధించి 3 కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపినట్లు విశాఖ ఎంపీ శ్రీభరత్ తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం కింద జీవీఎంసీ ప్రతిపాదించిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నేషనల్ అపెక్స్ కమిటీ ఆమోదం తెలిపినట్టు చెప్పారు. రూ.1,501.03 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టులను అమలు చేయబోతున్నట్లు చెప్పారు. మధురవాడ జోన్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ మిగతా 2లో

## ఇంధన సంక్షోభాన్ని ప్రభుత్వం దాస్తోంది



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 21)
దేశంలో ఇంధన సంక్షోభాన్ని ప్రభుత్వం దాచి పెడుతోందని, ఆర్థిక సంక్షోభాన్ని సరిదిద్దేందుకు చర్యలు చేపట్టడం లేదని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా విధానాలను భాజపా ప్రభుత్వం తీసుకొస్తోందని ఆరోపించారు. ముందు ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వాలని బుధవారం ఆయన ఎక్స్‌లో డిమాండు చేశారు. వంట గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా ప్రజలు బ్లాక్ మార్కెట్లో కొనాల్సి వస్తోందని తెలిపారు. 'పెట్రో ధరలను రెండుసార్లు పెంచారు. మళ్లీ పెంచే అవకాశముందని తెలుస్తోంది. దీనివల్ల నిత్యావసరాలపై భారం పడనుంది' అని ఆందోళన వ్యక్తం చేశారు. రూపాయి విలువ పడిపోవడం, నిరుద్యోగం ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. వర్షాభావం, ఎరువుల కొరత కారణంగా రైతాంగం సంక్షోభంలోకి జారుకునే ప్రమాదముందని హెచ్చరించారు. దేశంలో భారీగా పేదరికం ఉందని విదేశీ పర్యటనల్లో అంగీకరిస్తున్న ప్రధాని మోదీ.. దానిని పరిష్కరించడంలో దేశీయంగా విఫలమవుతున్నారని విమర్శించారు. మిగతా 2లో


# ఆక్రమణకు గురైన స్మశానవాటిక స్థల పరిశీలన



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 21)

రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన భూ సర్వే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. అందులో భాగంగ మండలంలోని బుడ్డపల్లి గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణల పై రెవెన్యూ అధికారులు నిఘా పెట్టారు. దీంతో గ్రామంలోని సర్వే నెంబర్ 291లో గల స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురైందంటూ స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు తర్లుపాడు మండల రెవెన్యూ తహసిల్దార్ చిరంజీవి వెంటనే స్పందించారు. ఈ మేరకు ఆయన సదరు గ్రామాన్ని సందర్శించి, వివాదాస్పద స్థలాన్ని గ్రామస్థాయిలో విచారించడం జరిగింది. సర్వే నెంబర్ 291కి సంబంధించిన రెవెన్యూ రికార్డులను, మ్యాపులను దగ్గరుంచుకుని విలేజ్ రెవెన్యూ సిబ్బందితో కలిసి సరిహద్దులను పరిశీలించారు. ప్రజా అవసరాల కోసం ముఖ్యంగా స్మశానవాటికల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించేది లేదని ఎమ్మార్వో చిరంజీవి స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఆక్రమణదారుల పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో తహసిల్దార్ చిరంజీవితో పాటు స్థానిక రెవెన్యూ సిబ్బంది, గ్రామ రెవెన్యూ సంబంధిత అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డు అందుకున్న వెంకట కృష్ణారావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 21)

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విద్యుత్ శాఖ శ్రమశక్తి అవార్డులు ప్రకటించారు. ఈ అవార్డు ప్రధాన ఉద్దేశం విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కరించడం, కరెంటుకు సంబంధించి ప్రజా సమస్యలు పరిష్కరించడం. ప్రకాశం జిల్లా కందుకూరు డివిజన్ నందు తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం డివిజనల్ సెక్రెటరీ తన్నీరు వెంకట కృష్ణారావుకి ఈ అరుదైన పురస్కారం లభించింది. ఈ విషయం తన తోటి డివిజన్ కార్మికులందరూ సంతోషం వ్యక్తం చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కార్మిక సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి రూ.50,000 విరాళం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 21)

మాజీ సైనికులు, అమరవీరుల కుటుంబాలు, యుద్ధ వితంతువులు, వారి ఆధారితుల సంక్షేమం కోసం వినియోగించే సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ వారు రూ.50,000 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా చెక్కును జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారికి జిల్లా సైనిక సంక్షేమ అధికారి, ప్రకాశం జిల్లా వారి పేరు న అందజేశారు. మాజీ సైనికుల సంక్షేమానికి సహకరించిన కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ యాజమాన్యానికి సైనిక సంక్షేమశాఖ తరఫున జిల్లా సైనిక సంక్షేమ అధికారి అబ్దుల్ రహీమ్ కృతజ్ఞతలు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## కువైట్‌లోని తెలుగు మహిళకు అండగా ప్రభుత్వం..

మరోవైపు, తిరుపతి జిల్లా యంత్రాంగం, స్థానిక పోలీసులు భాగ్యవతి కుటుంబ సభ్యులతో నిరంతరం మాట్లాడుతూ వారికి ధైర్యం చెబుతున్నారు. ఆమె సురక్షితంగా తిరిగి వచ్చేవరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని అధికారులు భరోసా ఇచ్చారు.

## 'మావిగన్'ను ప్రతిపాదించింది అందుకే: జగన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 21)

చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న పెద్ద దురదృష్టమని వైసీపీ అధినేత జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల భవిష్యత్తులో కూడా ఏపీకి రాజధాని లేకుండా పోయే ప్రమాదం ఉందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తాము ప్రతిపాదించిన 'మావిగన్' పేరు ఎత్తితేనే చంద్రబాబుకు గుండె ఆగిపోయేలా ఉందని, భయంతో మంత్రులతో బూతులు మాట్లాడిస్తున్నారని జగన్ విమర్శించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా... సున్నా నుంచి ప్రారంభించాల్సిన అమరావతి కంటే, ఇప్పటికే అన్ని సదుపాయాలు ఉన్న 'మావిగన్' ప్రాంతాన్ని ప్రత్యామ్నాయంగా చూపించామని జగన్ స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ ప్రతిపాదనకు మద్దతు పలికారని, ఆ వాస్తవాన్ని తట్టుకోలేకనే చంద్రబాబు తనపై, వైసీపీపై బురద జల్లుతున్నారని వైఎస్ జగన్ విమర్శించారు.అమరావతిలో కేవలం రోడ్లు, నీరు, డ్రైనేజీ వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాలకే రూ. 2 లక్షల కోట్లు ఖర్చవుతుందని.. రాజధాని నిర్మాణం ఆచరణ సాధ్యం కాదని తెలిసినా చంద్రబాబు కేవలం స్కామ్‌ల కోసమే ముందుకు వెళుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే అమరావతి పేరుతో రూ. 47,387 కోట్లు అప్పు చేశారని, ఖజానా నుంచి మరో రూ. 9,200 కోట్లు ఖర్చు చేస్తూ రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్నారని మండిపడ్డారు.అమరావతిలో ఇప్పటికే రూ. 1,200 కోట్లతో నిర్మించిన అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ తాత్కాలిక భవనాలు ఉన్నప్పటికీ, మళ్లీ కొత్తగా కడతామనడం విచ్చలవిడి దోపిడీకి నిదర్శనమన్నారు. కొత్తగా నిర్మించ తలపెట్టిన 5 బిల్డింగ్‌ల అంచనాలను జగన్ ప్రశ్నించారు. ఈ ఐదు బిల్డింగుల డిజైన్లకే రూ. 401 కోట్లు తగలేశారని, మొత్తం నిర్మాణ ఖర్చు రూ. 10,665 కోట్లుగా చూపించారని లెక్కలు కట్టారు."ప్రస్తుత అంచనాల ప్రకారం చదరపు అడుగుకు నిర్మాణ వ్యయం రూ. 20,427 అవుతోంది. దీనికి ఫర్నీచర్, ఇంటీరియర్ ఖర్చులు కూడా కలిపితే చదరపు అడుగుకు రూ. 30 వేలు దాటుతుంది. ఫైవ్‌స్టార్ హోటళ్ల నిర్మాణానికే చదరపు అడుగుకు రూ. 4,500 లోపు ఖర్చవుతుంటే, ఇక్కడ ఇంత భారీ ఖర్చు దేనికి?" అని జగన్ నిలదీశారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో కేసీఆర్ కేవలం రూ. 615 కోట్లతోనే అత్యంత ఆధునిక సచివాలయాన్ని నిర్మించారని, కానీ ఏపీలో మాత్రం కొత్త టెండర్ల పేరుతో పాత కాంట్రాక్టర్లకే పనులు ఇస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు.

## ప్రవాసాంధ్రులకు ఏపీఎన్ఆర్‌టీఎస్ సేవలు భేష్

వేమూరి రవి, సీఈవో కృష్ణమోహన్‌తో తెలంగాణ ఎన్ఆర్ఐ సలహా కమిటీ ఛైర్మన్ వినోద్‌కుమార్, వైస్‌ఛైర్మన్ మంద భీంరెడ్డి, నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే భూపతిరెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రవాసాంధ్రుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఉత్తమ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను మంత్రి శ్రీనివాస్ వారికి వివరించారు. విదేశాల్లో వలస కార్మికుల సమస్యలు, మోసపూరిత ఏజెంట్లపై చట్టపరంగా తీసుకుంటున్న చర్యల్ని తెలిపారు. వాటిని తెలంగాణ ఎన్నారై సలహా కమిటీ అధ్యయనం చేసింది. ఏపీలో అమలుచేస్తున్న విధానాలు బాగున్నాయని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వెల్లడించారు. తెలంగాణలో విదేశీ కార్మికుల సంక్షేమం కోసం త్వరలోనే సమగ్ర ఎన్నారై విధానాన్ని తీసుకురాబోతున్నామని, అందులో భాగంగానే ఏపీలో పర్యటించామని తెలిపారు.

## ఏపీలో భవన నిర్మాణ కార్మికులకు గుడ్‌న్యూస్.. పథకాలు పునరుద్ధరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 21)

పరిశ్రమల్లో జీరో యాక్సిడెంట్స్ లక్ష్యంగా ప్రత్యేక భద్రతా చర్యలురాష్ట్రాభివృద్ధిలో కార్మికులు, యాజమాన్యాన్ని రెండు కళ్లలా భావిస్తూ ప్రభుత్వం సమతుల్యంగా ముందుకు సాగుతోందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు. బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన 'శ్రమ శక్తి, ఉత్తమ యాజమాన్య పురస్కారాలు-2026' ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కార్మికుల సంక్షేమం, భద్రత, ఉపాధి, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వివాహ కానుకగా రూ.20,000, ప్రసూతి సహాయంగా రూ.20,000, సహజ మరణానికి రూ.60,000, అంత్యక్రియలకు రూ.20,000 అందిస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పిస్తూ, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా 20 లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్మికుల కోసం రాష్ట్రవ్యాప్తంగా "లేబర్ అడ్డాస్" ఏర్పాటు చేసి ఉపాధి, విశ్రాంతి, భోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. రూ.250 కోట్లతో హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు, తిరుపతి, విశాఖ సహా ఐదు నగరాల్లో ఆధునిక ఈఎస్ఐ ఆసుపత్రులు, 30 కొత్త డిస్పెన్సరీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరిశ్రమల్లో "జీరో యాక్సిడెంట్స్" లక్ష్యంగా థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్లు నిర్వహిస్తామని మంత్రి సుభాష్ వివరించారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్మికులకు, ఆదర్శవంతమైన యాజమాన్యాలకు మంత్రి, ఇతర ఉన్నతాధికారులు పురస్కారాలు ప్రదానం చేశారు.

## పాక్ నరమేధ చర్యలను ఎండగట్టిన భారత్

మోపేందుకు పాక్ ప్రయత్నించింది. అయితే, భారత్ వీటిని గట్టిగా తిప్పికొట్టింది. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది.సాయుధ ఘర్షణల్లో పౌరులకు రక్షణ కల్పించే అంశంపై ఐరాసలో బహిరంగ చర్చ జరిగింది. ఈ సందర్భంగా పాక్ ప్రతినిధి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ గట్టిగా తిప్పికొట్టారు. నరమేధ చర్యలకు పాల్పడే దేశం.. భారత అంతర్గత విషయాల గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఆరంభంలో అఫ్గానిస్థాన్‌పై పాక్ జరిపిన దాడుల గురించి హరీష్ ప్రస్తావించారు. పవిత్ర రంజాన్ మాసంలో కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై జరిగిన దాడిని ప్రపంచం ఇంకా మరిచిపోలేదన్నారు. ఈ అమానుషమైన హింసాకాండలో 269 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 122 మంది గాయపడినట్లు తెలిపారు. 'చీకట్లో అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకుంటూ.. అంతర్జాతీయ చట్టాల గురించి మాట్లాడటం పాక్ కపటత్వానికి నిదర్శనం' అని విమర్శించారు. తన సొంత ప్రజల పైనే బాంబులు వేస్తూ, జాతి నిర్మూలనకు పాల్పడే దేశం ఇలాంటి దురాక్రమణ చర్యలకు పాల్పడటంలో పెద్ద ఆశ్చర్యం కలిగించే విషయం కాదన్నారు.

## మూడో యుద్ధానికి ట్రంప్ సిద్ధమా.. ఇరాన్ తర్వాత టార్గెట్ క్యూబానేనా..

### అమెరికా విమానవాహక నౌక..

కరేబియన్ సముద్రంలోకి అమెరికా తన అత్యంత కీలకమైన యూఎస్ఎస్ నిమిట్జ్ విమాన వాహక నౌకను పంపింది. దీనిపైనుంచి ఎఫ్-18 స్ట్రైక్ ఈగిల్, ఈఏ-18జీ గ్రావ్‌లర్లు, సీ-2ఏ గ్రేహౌండ్స్ విమానాలను నడపవచ్చు. దీంతోపాటు భారీగా క్యారియర్ స్ట్రైక్‌గ్రూప్‌లోని యూఎస్ఎస్ గ్రిడ్లీ డెస్ట్రాయర్, యూఎస్ఎస్ పటక్సెంట్ నౌకతోపాటు ఇతర సాధన సంపత్తిని తరలించింది.ఇటీవలే యూఎస్ఎస్ నిమిట్జ్, బ్రెజిల్‌తో కలిసి యుద్ధవిన్యాసాలు కూడా నిర్వహించింది. గతంలో వెనెజువెలా, ఇరాన్‌పై దాడుల సమయంలో కూడా చాలా ముందుగానే అమెరికా తన విమాన వాహక నౌకలను ఆయా ప్రాంతాల్లోని సముద్ర జలాల్లో మోహరించిన విషయం తెలిసిందే. అలాగే క్యూబాపై సీఐఏతో ఆపరేషన్ చేయించి అక్కడి ప్రభుత్వాన్ని కూల్చే అవకాశం కూడా ఉంది.

### సాయుధ డ్రోన్లతో సిద్ధంగా క్యూబా..

క్యూబా కూడా అమెరికా దాడి చేయవచ్చనే అంచనాకు వచ్చింది. దీంతో ఇటీవలే దాని సైన్యం దాదాపు 300 సాయుధ డ్రోన్లను కొనుగోలు చేసింది. వీటితో అమెరికాలోని గ్వాంటనామోబేపై దాడి చేసేలా ప్లాన్‌ను రచించినట్లు అమెరికా పత్రిక ఓ కథనంలో పేర్కొంది. ఇది ఉత్తర హవానాకు కేవలం 90 మైళ్ల దూరంలో ఉంది. ఇప్పటికే డ్రోన్ యుద్ధతంత్రంతో ఇరాన్ చేతిలో దెబ్బతిని పరువు కోల్పోయిన ట్రంప్ సర్కారుకు.. ఇప్పుడు క్యూబా డ్రోన్లు కంటగింపుగా మారినట్లు తెలుస్తోంది.

### పాత ఘటనలు తవ్వి క్యూబా నేతపై అమెరికాలో నేరాభియోగాలు..

క్యూబా కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత 94 ఏళ్ల రౌల్ క్యాస్ట్రోపై అమెరికాలో నేరాభియోగాలను జస్టిస్ డిపార్ట్‌మెంట్ నమోదు చేసింది. 1996లో రెండు పౌర విమానాల కూల్చివేత ఘటనలకు సంబంధించి వీటిని నమోదు చేశారు. ఈ ఘటనల్లో నలుగురు చనిపోగా.. వారిలో ముగ్గురు అమెరికన్లు. అంతర్జాతీయ గగనతలంలో రెండు క్యూబా మిగ్ ఫైటర్లు ఈ దాడులు చేసినట్లు ఆరోపణలున్నాయి. 1931లో తన సోదరుడు ఫిడెల్ క్యాస్ట్రోతో కలిసి రౌల్ క్యాస్ట్రో గెరిల్లా యుద్ధం చేసి అమెరికా కీలుబొమ్మగా ఉన్న నాటి క్యూబా నియంత ఫ్లుజెన్సియో బటిస్టా సామ్రాజ్యాన్ని కూల్చాడు. దీంతోపాటు 1961లో క్యూబాను ఆక్రమించేందుకు అమెరికా చేపట్టిన 'బేఆఫ్ పిగ్స్' ఆపరేషన్ విఫలం చేసింది కూడా రౌల్ క్యాస్ట్రోనే. క్యూబా రక్షణమంత్రిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. మరోవైపు అమెరికా చేసిన అభియోగాలను క్యూబా అధ్యక్షుడు మిగుల్ డియాజ్-కానెల్ బెర్ముడెజ్ తిప్పికొట్టారు. క్యూబా తలవంచకపోవడంతో అమెరికాలో అసహనం పెరిగిపోయిందన్నారు.

### క్యూబాకు స్వేచ్ఛనిస్తామంటూ ట్రంప్ బెదిరింపులు..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ "మావాళ్లు చాలామంది క్యూబాలో ఉన్నారు. మా సీఐఏ అక్కడ చురుగ్గా ఉంది. మా విదేశాంగ మంత్రి మార్కో రూబియో క్యూబాకు చెందినవారు. మా వద్ద చాలామంది నిపుణులు ఉన్నారు. మేము క్యూబా ప్రజలకు సాయం చేయనున్నాం. క్యూబాకు స్వేచ్ఛను ప్రసాదించనున్నాం" అని పేర్కొన్న వీడియోను అమెరికా విదేశాంగశాఖ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.

## జగన్ మూర్ఖత్వపు నిర్ణయాలతో మావిగన్ అంటున్నారు

జగన్‌కి చేతకాదని విమర్శించారు. "జగన్ మూర్ఖత్వపు నిర్ణయాలతో ఇప్పుడు మావిగన్ అంటున్నారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు బటన్ నొక్కడం తప్ప ఏం చేశారు. నా కుమారుడు ఎప్పట్నుంచో ప్రత్యక్ష రాజకీయాల్లో తిరుగుతున్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత జనసేనలో చేరిన నాకు.. పదవులు అడగడానికి ఏం అర్హత ఉంది" అని బాలినేని అన్నారు.

## విశాఖలో 3 కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

అభివృద్ధికి రూ.658.61 కోట్లు, మధురవాడ జోన్‌లో స్మార్ట్ తాగునీటి సరఫరా వ్యవస్థ కోసం రూ.725.18 కోట్లు, బల్క్ అండ్ సెమీ బల్క్ నీటిసరఫరా వ్యవస్థ ఆధునీకరణ కోసం రూ.117.24 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ మూడు ప్రాజెక్టులు విశాఖపట్నం పట్టణ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయన్నారు.

## ఇంధన సంక్షోభాన్ని ప్రభుత్వం దాస్తోంది

### సీతారామన్ కనిపించడం లేదు: కాంగ్రెస్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కనిపించడం లేదని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ప్రభుత్వాన్ని లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రశ్నించినప్పుడే ఆమె కనిపిస్తారని ఎద్దేవా చేసింది. మోదీ విధానాలవల్ల ఆర్థిక వ్యవస్థ సుడిగుండంలో పడిపోయిందని, ద్రవ్యోల్బణం పెరిగిందని ఆ పార్టీ మీడియా విభాగం అధిపతి పవన్ ఖేడా విమర్శించారు. ఈ సమయంలో ఆర్థిక మంత్రి కనిపించకుండా పోయారని వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్యే నాగేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేత



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 21)

గుడ్లూరు మండలం బసిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి పరీక్షల్లో మొదటి నాలుగు స్థానాలు సాధించిన విద్యార్థులకు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం బహుమతులు అందజేశారు. మామిడాల ప్రేమ్ కుమార్ (571), యాళ్ల గీత (570), కుడుముల అక్షయ (568), యాళ్ల దీక్షితారెడ్డి (566) లకు ప్రోత్సాహక బహుమతులు అందించారు.



హైస్కూల్ లో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మార్తాటి జనార్ధన్ ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు ఖర్చు చేసి ఈ బహుమతులు అందించగా, ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆయనను అభినందించారు. విద్యార్థులను కూడా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామా కొండపనాయుడు, గొర్రెపాటి మధుసూదన్ రావు, జొన్నలగడ్డ వెంకటాద్రినాయుడు, రావెళ్ల సుధాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.





ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

22.05.26 శుక్రవారం


## అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే జనసేనలో బాలినేని చేరిక

**మీడియా సమావేశంలో జడ బాలనాగేంద్ర**

**పార్టీని నవ్వుల పాలు చేస్తున్న జనసేన నేతలు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 21)**

రాజకీయాలకు బాలినేని ఆయన కుమారుడు అనర్హులని జనసేన పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర అన్నాడు. ఎంసీఏ భవనం నందు గురువారం జరిగిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి బాలిని అక్రమల పై జడ బాల నాగేంద్ర ఆరోపణలు చేశారు. పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో బాలినేని జనసేనలో చేరలేదని, తను చేసిన అక్రమాల నుంచి బయటపడటానికి జనసేన పంచన చేరారన్నారు. ఒంగోలులో జరిగిన డీలిమిటేషన్ సమావేశంలో నిజమైన జనసేన పార్టీ నాయకులు లేరని, అందరూ వైసీపీ నుంచి వచ్చిన వాళ్లేనన్నారు. ఆ సమావేశం బాలినేని బలప్రదర్శన కోసం ఏర్పాటు చేసిందని తెలిపారు. బాలినేని ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి గురించి చెప్పాలి అంటే పెద్ద బాలశిక్ష అంత పుస్తకం అవుతుందని, బాలినేని అక్రమ ఆస్తుల పై ఈడికి ఫిర్యాదు చేస్తామని జడ బాల నాగేంద్ర తెలిపారు.

## విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి
# సీఎం చంద్రబాబు ప్రత్యేక చర్యలు

**ఐటీవరంలో రూ.3.80 కోట్లతో సబ్ స్టేషన్ ప్రజలకు అంకితం**

**కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 200 సబ్ స్టేషన్ల నిర్మాణం**

**విద్యుత్ శాఖలో 625 ఏఈ పోస్టుల భర్తీకి చర్యలు**

**దోర్నాలలో కోటి రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన**

**త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం**

**ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థల్ని నిర్వీర్యం చేశారు**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మే 21)**

రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి గురువారం పర్యటించారు. ముందుగా పుల్లలచెరువు మండలం, ఐటీవరంలో రూ.3.80 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ సబ్‌స్టేషన్ నిర్మాణంతో లో ఓల్టేజ్ సమస్యలు తొలగి రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. రాష్ట్రంలో త్వరలోనే విద్యుత్ శాఖలో 625 ఏఈ పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా నియోజకవర్గంలో రూ.123.7 కోట్లతో విద్యుత్ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు 24 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. వ్యవసాయానికి పగటి పూటే 9 గంటల పాటు నిరంతరాయ విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 200 సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టామని, అక్టోబర్ నాటికి 220 కేవీ సబ్‌స్టేషన్‌ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. అభివృద్ధి వేగవంతం కావాలంటే ఉద్యోగుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని తెలిపారు. అదే విధంగా కడపలో 600 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను శుక్రవారం మంత్రి నారా లోకేశ్ ప్రారంభించనున్నారని చెప్పారు. దీనితో ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలు అన్నింటినీ నిర్వీర్యం చేశారని విమర్శించారు. జగన్ హయాంలో అదనంగా ఒక్క మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి కూడా జరగలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచగా, కూటమి ప్రభుత్వం 13 పైసలు ట్రూ డౌన్ చేసిందని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను రూ.500 కోట్లతో వేగవంతం చేస్తున్నామని, ప్రాజెక్టు పూర్తయ్యాక పరిసర గ్రామాలకు తాగు, సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. చిన్నగుడిపాడు కాలనీలో పీఎం సూర్యఘర్ పథకాన్ని మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.32.20 కోట్లతో 2,661 కుటుంబాలకు సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు. అనంతరం దోర్నాలలో సుమారు రూ.కోటి వ్యయంతో నిర్మించే ఆర్టీసీ (తరువాయి 4లో...)

## ఒంగోలు జీజీహెచ్ అరుదైన
# వైద్య అద్భుతం

**ప్రభుత్వ రంగంలోనే తొలిసారిగా రూ.కోట్ల విలువైన ఎస్ఎంఏ చికిత్స ఉచితం**

**న్యూరాలజిస్ట్ డాక్టర్ హరి, డాక్టర్ నటరాజ్ బృందాన్ని అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు, ఉన్నతాధికారులు**

**అరుదైన జన్యు వ్యాధితో బాధపడుతున్న ఇద్దరు తోబుట్టువులకు ప్రాణరక్షణ**

**ఒకరు వేగంగా కోలుకుని స్వయంగా ఆహారం తీసుకుంటుండగా, మరొకరికి కొనసాగుతున్న వైద్యం**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 21)**

ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అరుదైన, అత్యంత ఖరీదైన వైద్య చికిత్సను అందించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఒక అరుదైన జన్యుపరమైన నరాల వ్యాధితో బాధపడుతున్న ఇద్దరు తోబుట్టువులకు (అన్నదమ్ములకు) అత్యంత ఖరీదైన ప్రాణరక్షణ మందులను అందించి జీజీహెచ్ వైద్య బృందం మానవత్వాన్ని చాటుకుంది. ప్రైవేట్ కార్పొరేట్ రంగంలో రూ.కోట్ల ఖర్చుతో కూడిన ఈ అరుదైన చికిత్సను రాష్ట్రంలోనే ప్రభుత్వ ఆసుపత్రుల చరిత్రలో మొదటిసారిగా ఒంగోలు జీజీహెచ్‌లో ఉచితంగా అందించడం విశేషం. ఫిబ్రవరిలో వీరు ఈ బాధతో జిజిహెచ్‌లో వైద్యులను సంప్రదించగా ఒక నెల



తరువాత వీరికి వైద్యం అందించడం ప్రారంభించారు. అప్పటికే వీరు బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ ప్రాంతాల్లో పలు కార్పొరేట్ ఆసుపత్రులను సంప్రదించి ఇందుకు సంబంధించి వైద్యం ఖర్చు తడిసి మోపెడు అవుతుందని భావించారు. చివరకు జిజిహెచ్ ఒంగోలులో వైద్యులను సంప్రదించారు.

## ఎండలు బాబోయ్ ఎండలు
## సూర్యుని ప్రతాపానికి గడగడలాడుతున్న ప్రజలు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 21)**

జిల్లా నిప్పుల కొలిమిలా మారింది. రోహిణి కార్తె రాకముందే సూర్యుడు చెలరేగిపోతున్నాడు. ఉదయం 8 గంటల నుంచే సెగలు కక్కుతున్నాడు. దీంతో ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోతున్నాయి.






## ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన**

**జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 21)**

జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు అధికాఓరులు సమన్వయంతో పనిఓచెయ్యాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో ఎండ తీవ్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గురువారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు జారీచేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వాతావరణశాఖ హెచ్చరికలు నేపథ్యంలో తీవ్రవడగాలులు వీచే అవకాశం ఉన్నందున, అత్యవసరం అయితేనే మధ్యాహ్న సమయంలో బయటకు రావాలని అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం 11 గంటలు నుండి సాయంత్రం 4 గంటలు వరకూ అత్యవసరం అయితేనే బయటకు రావాలని అన్నారు. అయితే బయటకు వచ్చేవారు తగినంత త్రాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలను గుర్తించాలని అన్నారు. శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలను అధిక దాహం, తలనొప్పి, వాంతులు, అలసట అటువంటి లక్షణాలు కనిపిస్తే దగ్గర్లో ఉన్న వైద్యకేంద్రాలను సంప్రదించాలని సూచించారు. ఎండ తీవ్రతపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, ఎటువంటి చిన్న పొరపాటు చేసినా ఎండ తీవ్రత వలన తీవ్రఇబ్బందులు ఎదుర్కొన వలసి వస్తుందని (తరువాయి 4లో...)

## నేడు మండలంలో కిశోరి వికాసం కార్యక్రమం ఎంపీడీవో రామాంజనేయులు



(షణ్ముఖ వెలుగు, కొండపి, మే 21)
కొండేపి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కిశోరి వికాసం పై ఎంపీడీవో రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ విక్టోరియా రాణి కన్వీనర్ గా వ్యవహరించారు. ఎంపీడీవో ప్రసంగిస్తూ 22వ తేదీ శుక్రవారం కిషోరి వికాసం పై జరగనున్న ప్రత్యేక కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరూ హాజరుకావాలని, ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గ్రామ స్థాయిలో కిషోరి వికాసం సమ్మర్ క్యాంప్ ఆర్థిక నిర్వహణ, పొదుపు బ్యాంక్ ఖాతా గురించి చర్చించారు. గ్రామ స్థాయిలో ఆర్థిక నిర్వహణ గురించి బాలబాలికలకు అవగాహన కల్పించాలని గ్రామ స్థాయి కమిటీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత భూ హక్కు-భూ రక్ష రీ-సర్వే పనులు పరిశీలించిన తహసీల్దార్ చిరంజీవి



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 21)
మండల పరిధిలోని సీతా నాగులవరం పంచాయతీలో గల గోరుగుంతలపాడు గ్రామంలో ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న భూముల రీ-సర్వే పనులను తహసీల్దార్ చిరంజీవి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న రీసర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ చిరంజీవి గ్రామంలో రీసర్వే ప్రక్రియ ఎంత వరకు వచ్చింది, సరిహద్దుల గుర్తింపు ఎలా జరుగుతుందనే విషయాల పై ఆయన సర్వే సిబ్బందితో సమీక్షించారు. ఆధునిక సర్వే పరికరాల సహాయంతో గోరుగుంతలపాడు గ్రామంలో జరుగుతున్న భూ ముల సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను తహసీల్దార్ స్వయంగా పర్యవేక్షించారు. రీసర్వే ద్వారా భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులందరూ తమ పొలాల వద్ద ఉండి సర్వే సిబ్బందికి సహకరించి సరిహద్దులను ఖరారు చేసుకోవాలని తహసీల్దార్ చిరంజీవి సూచించడం జరిగింది. ఎలాంటి తప్పులు లేకుండా, రికార్డుల ప్రకారం పారదర్శకంగా సర్వే పూర్తి చేయాలని, ఎక్కడైనా సరిహద్దు వివాదాలు ఉంటే స్థానికంగానే పరిష్కరించుకోవాలని సర్వే అధికారులను, విలేజ్, సర్వేయర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు మండల సర్వే విభాగం అధికారులు, విలేజ్, రెవెన్యూ అధికారులు (విఆర్ఓ), విలేజ్ సర్వేయర్లు, స్థానిక రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎండ వేళ కూలీల దాహార్తి తీర్చిన తెదేపా నేతలు మజ్జిగ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 21)
మణికేశ్వరం గ్రామంలో మండు వేసవిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న 126 మంది కూలీలకు బుధవారం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్న ఎండల నుంచి ఉపశమనం కలిగించేందుకు ఈ కార్యక్రమం చేపట్టి, వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐ-టిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, ఆదినారాయణ, మాధ్యూస్, బలరామిరెడ్డి, ఫకీర్, అల్లడి వెంకటరావు, మూకిటి శ్రీను, సుబ్బారావు, అంజయ్య, ఫిలిప్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు బాబోయ్ ఎండలు









వడగాడ్పుల తీవ్రత కూడా అధికమవడంతో జనం అల్లాడుతున్నారు. సాయంత్రం ఆరు గంటల వరకు సెగ తగ్గకపోతుండటంతో వృద్ధులు, చిన్నారులు విలవిల్లాడుతున్నారు. జిల్లాలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదు వేడి గాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. అత్యవసరం అయితే తప్ప పగటిపూట బయటకు రావొద్దని అధికారులు హెచ్చరికలు చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని తగినంత నీరు తీసుకోవాలి సూచిస్తున్నారు. ఒంగోలు నగరంలో పలు వీధులు ఖాళీగా కనిపిస్తున్నాయి. ఎండ తాకిడికి ప్రజలు తట్టుకోలేక అల్లాడిపోతున్నారు.







## విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి సీఎం చంద్రబాబు ప్రత్యేక చర్యలు

బస్టాండ్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. రోజుకు 400కు పైగా బస్సులు తిరిగే దోర్నాలకు ఆధునిక బస్టాండ్ అవసరమని చెప్పారు. అనంతరం దూపాడు నుంచి దోర్నాల వరకు నాగార్జునసాగర్ నీటిని విడుదల చేసినట్లు వెల్లడించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని, దీని వల్ల టెంపుల్ టూరిజం అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. మహిళల ఉచిత ప్రయాణంతో ఆటో ప్రమాదాలు కూడా తగ్గుముఖం పట్టాయని మంత్రి గొట్టిపాటి అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు వెచ్చిస్తున్నామని, విద్యార్థుల కోసం 'తల్లికి వందనం' పథకం కింద రూ.10 వేల కోట్లు జమ చేశామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా 16 వేలకుపైగా టీచర్ పోస్టులను భర్తీ చేశామని వెల్లడించారు. అభివృద్ధి పనుల వేగవంతానికి ఉద్యోగుల భాగస్వామ్యం మరింత అవసరమన్నారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడిన తర్వాత కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లుతో పాటు పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.







## ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలి

స్పష్టం చేశారు. వ్యవసాయ, ఉద్యానవన, తదితర పంటలు, మూగజీవాలను డ్రోన్ల ద్వారా సర్వేచేసి నీటిఎద్దడి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమైన కూడలిలో చలి వేంద్రాలు, బస్సు కోసం నిలిచే ప్రయాణికులకు తాత్కాలిక పందిర్లను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. వేసవిలో కరెంటు కోతలు, లోవోల్టేజీ లేకుండా విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చెయ్యాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ఎండ తీవ్రత పరిస్థితులు, ముందస్తు జాగ్రత్తలు, తాగునీటి సరఫరా, వైద్యసేవలు తదితర అంశాలుపై ఎక్కడా ఎటువంటి లోటు లేకుండా చూడాలని అన్నారు. వడదెబ్బ కేసులు నమోదు కాకుండా గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవీ ఫ్లూయిడ్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, బస్టాండ్లు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేసి నీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కార్మికులు, వృద్ధులు, చిన్నారులు ఎండ ప్రభావానికి గురికాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా వివిధ శాఖలు అధికారులు, మున్సిపల్ కమిషనర్లు వారివారి కార్యాలయంలో పాల్గొన్నారు.

## ఒంగోలు జీజీహెచ్ అరుదైన వైద్య అద్భుతం



**రూ. కోట్లు పలికే మందులు ఉచితంగా..** స్పైనల్ మస్కులర్ అట్రోఫీ అనే వ్యాధి బారిన పడితే శరీరంలోని నరాలు, కండరాలు క్రమంగా క్షీణించి, నడవలేక, కనీసం ఆహారం కూడా తీసుకోలేని నిస్సహాయ స్థితికి చేరుకుంటారు. ప్రైవేట్ మార్కెట్‌లో ఈ వ్యాధి చికిత్సకు అయ్యే ఖర్చు కొన్ని కోట్ల రూపాయల్లో ఉంటుంది. ఒక్క డోస్ 3 ప్లస్ 2 మెడిసిన్ ఆరు లక్షల రూపాయలు ఒక్క డోస్ కు అవుతుంది. అయితే, ఇటీవల అందుబాటులోకి వచ్చిన జెనరిక్ వెర్షన్ 'రిస్డిప్లామ్' ఓరల్ సొల్యూషన్‌ను ఒంగోలు జీజీహెచ్ సేకరించి బాధితులకు ఉచితంగా అందజేస్తోంది. మార్కెట్‌లో ఒక్కో డోస్, బాటిల్ విలువ దాదాపు రూ.16,000 వేలు ఉంది. ఈ అరుదైన వ్యాధితో బాధపడుతున్న సదరు సోదరులకు డాక్టర్ హరి, డాక్టర్ నటరాజ్ నేతృత్వంలో ఈ చికిత్సను ప్రారంభించారు. ఈ మందుల వాడకం వల్ల రోగులలో అద్భుతమైన మార్పులు కనిపిస్తున్నాయి. ఇద్దరిలో ఒకరు ఇప్పటికే వేగంగా కోలుకుని, ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వయంగా ఆహారం తీసుకోగలుగుతున్నారు. రెండో సోదరుడు ప్రస్తుతం జీజీహెచ్ వైద్యుల సమక్షంలో చికిత్స పొందుతున్నాడు. వీరు కూడా త్వరలోనే పూర్తిస్థాయిలో కోలుకుంటారని వైద్యులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రోగుల కుటుంబ సభ్యులు ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ గతంలో ఇటువంటి అరుదైన వ్యాధులకు చికిత్స కేవలం ధనవంతులకు మాత్రమే సాధ్యమయ్యేది. కానీ ముఖ్యమంత్రి ఆదేశాలు, ప్రభుత్వ సంకల్పం, జీజీహెచ్ న్యూరాలజీ విభాగం చొరవతో కోట్ల రూపాయల విలువైన వైద్య సేవలను పేద ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా అందించగలుగుతున్నామన్నారు. ప్రభుత్వ రంగంలోనే ఇలాంటి చికిత్స అందించడం ఇదే ప్రథమం. అంకితభావంతో పనిచేసిన డాక్టర్ హరి, డాక్టర్ నటరాజ్, ఇతర పారామెడికల్ సిబ్బందిని ఆయన అభినందించి కొనియాడారు. ఈ అద్భుతమైన వైద్య చికిత్సను విజయవంతంగా నడిపిస్తున్న జీజీహెచ్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ హరి, డాక్టర్ నటరాజ్ బృందాన్ని ఒంగోలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావుతో పాటు డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ కుమార్, సీఎస్ఆర్ఎమ్ఓ డాక్టర్ మాధవీలత, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ కె అడ్డయ్య గురువారం ఆసుపత్రిలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎమ్ఓ డాక్టర్ సునీల్ గవాస్కర్, పేషంట్ తండ్రి వెంకటరావు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనికి సవాల్ విసిరిన
# ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

## సూపర్ సిక్స్ అమలు పై ఏ గ్రామానికొస్తావో చెప్పు అక్కడే తేల్చుకుందామన్న జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 21)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కనిపించడం లేదా అని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. ఈపూరు మండలంలో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఈపూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తాజాగా వైఎస్ జగన్ విలేఖరుల సమావేశంలో కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యలపై జీవీ ఆంజనేయులు ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు జరగడం లేదని జగన్ చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని జీవీ అన్నారు. "జగన్ నువ్వు ఏ ఊరికి రమ్మంటావో చెప్పు, దమ్ముంటే వినుకొండ నియోజకవర్గంలో నువ్వు కోరుకున్న గ్రామానికి రా, అక్కడ ప్రతి ఒక్కరికీ సూపర్ సిక్స్ పథకాలు ఎలా అందుతున్నాయో కళ్లారా చూపిస్తా" అని జగన్‌కు జీవీ ఆంజనేయులు సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సూపర్ సిక్స్' పథకాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మరియు చదువుకునే ప్రతి బిడ్డకూ లబ్ధి చేకూర్చే 'తల్లికి వందనం' వంటి కార్యక్రమాలు ప్రజలకు విజయవంతంగా అందుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. పింఛన్లను రూ. 3వేల నుండి రూ. 4వేలకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అన్నదాత సుఖీభవ నిధులు కూడా ఏటా ఇస్తున్నామన్నారు. ఇన్ని పథకాలు ప్రజలకు అందుతున్నా, అవి అందడం లేదంటూ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని జీవీ ఆంజనేయులు తిప్పికొట్టారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దాదాపు రూ.9,70,000 కోట్ల అప్పులు చేసి, రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని జీవీ మండిపడ్డారు. రోడ్డు పన్ను, చెత్త పన్ను అంటూ అన్ని రకాల పన్నులు వేయడమే కాక పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్కు రూ. 31 వరకు పెంచి, దేశంలోనే అత్యధిక ఇంధన ధరలు ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చింది జగన్ మోహన్ రెడ్డేనని విమర్శించారు. అంతేకాకుండా, గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని గంజాయి, గుట్కాలకు నిలయంగా మార్చి యువత జీవితాలతో ఆడుకున్నారని, నాసిరకం జే-బ్రాండ్ల మద్యంతో వేలాది మంది ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యారని ఆరోపించారు. ఐదేళ్ళ జగన్ పాలనలో 34 వేల మంది కల్తీ మద్యానికి బలైన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో గంజాయి విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, సామాజిక మాధ్యమాల వేదికగా మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తూ




అబద్ధాలు ప్రచారం చేసే వారి తాట తీస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ హయాంలో పోలీస్, వైద్య రంగాలలో వచ్చిన మార్పులను ఆయన ప్రశంసించారు. నేడు దేశంలోనే శాంతిభద్రతలలో ప్రథమ స్థానంలో నిలిపి, జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకోవడమే కాకుండా స్వయంగా ప్రధానమంత్రి చేత అభినందనలు అందుకునేలా ఏపీ పోలీసుల గౌరవాన్ని పెంచామని గుర్తుచేశారు. ప్రజలు వైఎస్సార్సీపీని ఘోరంగా ఓడించి, 90% సీట్లతో ఎన్డీయే కూటమికి అఖండ విజయాన్ని అందించారని, ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి వాస్తవాలను గ్రహించాలని హితవు పలికారు. చంద్రబాబు నాయుడిని గానీ, కూటమి ప్రభుత్వాన్ని గానీ విమర్శించే ఎలాంటి నైతిక అర్హత జగన్‌కు లేదని జీవీ ఆంజనేయులు తేల్చి చెప్పారు.సమావేశంలో జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ రక్త చరిత్రను ప్రజలు మరిచిపోరు

### అమరావతి అభివృద్ధి చూసి జగన్ ఓర్వలేక అసత్య ప్రచారం

### టిఎన్టియుసి నాయకులు గోగినేని రామారావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 21)

ఐదేళ్ల వైసీపీ పాలన అరాచకాలు, విధ్వంసాలు, హత్యా రాజకీయాలతో నిండిపోయాయని టిఎన్టియుసి నాయకులు గోగినేని రామారావు అన్నారు. గురువారం ఆయన మీడియా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే. పరిటాల రవి హత్య నుంచి బాబాయ్ వివేకానందరెడ్డి హత్య వరకు జరిగిన ఘటనలను ప్రజలు మరిచిపోలేదు. బాబాయ్ హత్య కేసులో న్యాయం చేయాలని అడిగిన సొంత చెల్లిని కోర్టుల చుట్టూ తిప్పుతూ, మరోవైపు తమ్ముడిని సమర్థించడం జగన్‌కే చెల్లిందన్నారు. రాజకీయ లబ్ధి కోసం కుటుంబాన్నే ఉపయోగించుకున్న చరిత్ర వైసీపీదే. రిలయన్స్ సంస్థలపై దాడులు చేయించి, వారికే తరువాత రాజ్యసభ సీటు ఇచ్చిన జగన్‌కు రాజశేఖర్‌రెడ్డి మరణం పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. వైసీపీ నాయకత్వం ఎప్పుడూ ద్వంద్వ వైఖరితోనే రాజకీయాలు చేస్తుందన్నారు. అమరావతిలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుండటాన్ని చూసి జగన్ అసూయ, ద్వేషాలతో మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి, 24 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ముందుకెళ్తోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కానీ వైసీపీ మాత్రం తాడేపల్లిలో కొంతమందిని కూర్చోబెట్టి ప్రెస్‌మీట్లు నిర్వహిస్తూ అసత్యాలు, అబద్ధాలు ప్రచారం చేస్తుందని తెలిపారు. అసత్యాలు, అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టే రోజులు పోయాయని, రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారని తెలిపారు.

# ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు


(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మే 21)

కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానం ఆధ్వర్యంలో సాయిబాబా కళ్యాణ మండపంలో గురువారం పదవతరగతి, సీనియర్ ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సాయి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కనిగిరి, వెలిగండ్ల, హనుమంతుని పాడు మండలాలుకు సంబంధించి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి, సీనియర్ ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు 79 మందికి ప్రతిభా పురస్కారాలు, బ్యాగ్, షీల్డ్, మెడల్ అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిలు మాట్లాడుతూ సాయిబాబా దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేయడం అభినందనీయం అన్నారు. 23 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించగా, సద్గురు సాయి సేవా సమితి ఆధ్వర్యంలో 10 మంది పేద విద్యార్థులకు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తల్లిదండ్రులు ముక్కు నర్సారెడ్డి, ముక్కు రత్తమ్మ, దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు బోయిళ్ళ తిరుపతిరెడ్డి, కుందురు తిరుపతిరెడ్డి, దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం, ఎంఈవో పెద్దిరాజు, హెచ్ఎం మాధవశర్మ, విజయలక్ష్మి, ప్రోగ్రాం కన్వీనర్ శ్రీరాం మురళి, సంయుక్త కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వీసీ రామశాస్త్రి, సింగరాజు మాలకొండేశ్వరరావు, నార్లపాటి సాంబశివరావు, కమిటీ సభ్యులు పెద్దన్న, గంగిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, అరుణోథర్, మునగా ప్రసాద్, బచ్చు వెంగళరావు గుప్తా, పాల్వాది జయరాం, సుబ్రహ్మణ్యం, అగస్త్య రాజు, హనుమంతరావు, శ్రీనివాసులురెడ్డి, చక్కా కేశవ, ఇన్నమూరి సుబ్బారావు, నరసయ్య, విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





# 23న మేధో మదనం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 21)

డాక్టర్ బాబాసాహెబ్ నిర్వహించిన మహత్ చెరువు మంచినీళ్ల పోరాటానికి 100 ఏళ్ళు నిండిన సందర్భంగా ఒంగోలు సిపిఐ కార్యాలయ సెమినార్ హాల్లో మేధో మదన సదస్సు నిర్వహించనున్నట్లు వాయిస్ సంస్థ అధ్యక్షులు, ఓఎన్జిసి రిటైర్డ్ జిఎం డిఎంఆర్ శేఖర్, స్ఫూర్తి సేవా సంస్థ చైర్మన్, విశ్రాంత ఆర్ఎస్ అధికారి బివి రావు లు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు నిర్వహించే ఈ సదస్సులో వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారన్నారు. అనగారిన వర్గాల హక్కులకు సంబంధించి అవగాహన చైతన్యం అంశాల మీద వేరువేరుగా సదస్సులు ఉంటాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా వందేళ్ళ మహద్ చెరువు పోరాట స్ఫూర్తిని స్వీకరించాలని కోరుతూ కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కవులు, రచయితలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొనాలని వారు కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు చీఫ్ విప్ జీవి ప్రజాదర్బార్

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 21)




వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం శావల్యాపురం మండలం ఎంపీడీవో ఆఫీస్ వద్ద 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్‌కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి 12:30 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీ ని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు.నియోజకవర్గంలోని శావల్యాపురం మండలం నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

# మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10,000 అందజేత



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 21)

పట్టణంలోని 15వ వార్డుకు చెందిన నిరుపేద ఆర్యవైశ్య మహిళ పల్లబోతు శివకుమారి అనారోగ్య కారణంగా చనిపోయిందని తెలుసుకొని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల తెలుగుదేశం పార్టీ నాయకులు కంభంపాటి వెంకటరమణ, చంటి స్పందించి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10,000 వారి కుటుంబానికి మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు చేతుల మీదగా అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణానికి చెందిన షరాబు అనిల్ కుమార్, దారీవేముల రామకృష్ణ, కొమర చందు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మేకల దొంగలు అరెస్ట్

## గ్రామస్థుల అప్రమత్తతతో పోలీసులకు చిక్కిన దుండగులులి

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 21)

తర్లుపాడు మండల కేంద్రంలో మేకలను అపహరించిన



దొంగలను గ్రామస్థులు చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. తర్లుపాడు గ్రామానికి చెందిన గుమ్మా వెలుగొండయ్యకు చెందిన పది మేకలను దుండగులు అపహరించారు. బుధవారం రాత్రి 12 గంటల సమయంలో తన జీవాల దొడ్డిని పరిశీలించగా, మేకలు కనిపించకపోవడంతో బాధితుడు వెంటనే గొర్రెల కాపారులతో కలిసి గాలింపు చేపట్టారుగ్రామస్థులు, కాపారులు కలిసి పరిసర ప్రాంతాల్లో గాలించగా, గురువారం ఉదయం 7 గంటల సమయానికి నిందితులు పట్టుబడ్డారు. వారి వద్ద దొంగిలించిన పది మేకలలో రెండు మేకలను గుర్తించిన గ్రామస్థులు, నిందితులకు దేహశుద్ధి చేసి, వెంటనే తర్లుపాడు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, గ్రామస్థుల ఆధీనంలో ఉన్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బాధితుడు గుమ్మా వెలుగొండయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దొంగల వద్ద నుండి రెండు మేకలను స్వాధీనం చేసుకున్న మేకలను యజమానికి అప్పగించారు.

# కరేడు ర్యాంప్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 21)

మండలంలోని కరేడు ర్యాంప్ సమీపంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 35-40 సంవత్సరాల మధ్య ఉంటుంది. రూప బనియన్, జీన్ ధరించి ఉన్నాడు. వడ దెబ్బ వల్ల చనిపోయి ఉండవచ్చుని ప్రాథమికంగా నిర్ధారించారు. మృతదేహాన్ని ఉలవపాడులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది. కరేడు ర్యాంప్ వద్ద ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ జి సుబ్బారావు తెలియజేశారు.

# మహానాడు పై ముందస్తు అవగాహన





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 21)

స్థానిక మండల టిడిపి కార్యాలయంలో గురువారం మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో 27 28 తేదీల్లో జరగబోవు మహానాడు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాంబశివరావు మాట్లాడుతూ ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా మహానాడు ప్రణాళికలు డిజిటల్ కార్యక్రమాల ద్వారా పార్టీ ఆఫీసు దగ్గర నిర్వహిస్తామని ఆయన తెలిపారు. నెల్లూరులో జరగబోయే మహానాడు కార్యక్రమాన్ని మార్చడం వలన మండలంలో నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి,మండవ ప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ మన్యం రమణయ్య, ఉన్నం కొండలరావు, వడ్డే మాల్యాద్రి, గుమ్మల వెంకట్రావు, గట్టు బోయిన మల్లికార్జున, పల్లపోతు రమేష్ బాబు, పిల్లి వెంకటనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రక్తపోటు పై అవగాహన






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 21)

ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌తో పాటు పలు పోలీస్ స్టేషన్లలో పోలీస్ అధికారులు, సిబ్బందికి హైపర్‌టెన్షన్ (రక్తపోటు)పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి యోగా, మెడిటేషన్ కార్యక్రమాలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు సూచనలు అందించారు. ఒంగోలు ఏఆర్ డీఎస్పీ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా, మెడిటేషన్ శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పోలీస్ విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. క్రమబద్ధమైన జీవనశైలి, సరైన నిద్ర, సమతుల ఆహారం, నిత్య వ్యాయామం ద్వారా రక్తపోటును నియంత్రించుకోవచ్చన్నారు. ఒంగోలులో హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ శ్రీరామచంద్ర మిషన్‌కు చెందిన భాస్కర్‌రెడ్డి, ఏ విజయ లక్ష్మి మాట్లాడుతూ ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు భావోద్వేగ నియంత్రణ, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం ధ్యానానికి కేటాయించడం ద్వారా ఒత్తిడి, ఆందోళనలను తగ్గించుకోవచ్చని సూచించారు. అలాగే సానుకూల ఆలోచనా విధానం, సంకల్పశక్తి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులను దూరం చేసుకోవచ్చన్నారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. నిరంతర ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా రక్తపోటు వంటి సమస్యలను ముందుగానే గుర్తించి నియంత్రించవచ్చని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రమణారెడ్డి, ఆర్ఎస్ఐలు ప్రసాద్, మాల్యాద్రి, తిరుపతి స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.






# ఈపూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 21)

నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ఈపూరులో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విస్తృతంగా పర్యటించి కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈపూరులో కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కోల్డ్ స్టోరేజ్ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రూ.20 లక్షల నిధులతో చేపట్టనున్న స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నూతనంగా రూ.53 లక్షల నిధులతో నిర్మించిన మండల విద్యా వనరుల కేంద్రం భవనాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో విద్య, వైద్య రంగాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని, పేద పిల్లలు చదువుకునే కేజీబీవీ స్కూళ్లు, మోడల్ స్కూళ్ల భవనాలను కనీసం పూర్తి చేయాలనే కనికరం కూడా ఆ రోజుల్లో పాలకులకు లేకుండా పోయిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగానే కేజీబీవీ స్కూల్ భవనాలకు రూ.159 లక్షలు, మోడల్ స్కూల్ భవనాలకు రూ.226 లక్షలు, స్కూల్ ల్యాబ్స్ అభివృద్ధికి రూ.60 లక్షలు, కేజీబీవీ ల్యాబ్స్ కోసం రూ.30 లక్షల నిధులను వెచ్చించి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని వివరించారు. రానున్న రోజుల్లో ఎంపీ, మంత్రుల చేతుల మీదుగా వీటిని ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. ఊరందరికీ ఉపయోగపడే స్మశాన వాటికల అభివృద్ధి కోసం రూ.20 లక్షల నిధులు తీసుకువచ్చామని, ఏ పార్టీ వారైనా సరే స్మశాన వాటికల స్థలాలను ఆక్రమిస్తే వాటిని స్వచ్ఛందంగా వదిలేసి, అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయంలో సహకరించిన ఎస్టీవీ చంద్రశేఖర్‌కు ఆయన అభినందనలు తెలిపారు. వైద్య రంగం గురించి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బీపీ, షుగర్ టాబ్లెట్లు కూడా దొరకని దౌర్భాగ్య స్థితి ఉండేదని, ఆసుపత్రులకు రోజుకు 5 లేదా 10 మంది కంటే ఎక్కువ వచ్చే పరిస్థితి లేదని గుర్తు చేశారు. కానీ నేడు ఎన్డీఏ ప్రభుత్వంలో ఆసుపత్రులన్నీ మందులతో కళకళలాడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పీజీలు, ఎంబీబీఎస్, ఎమ్మెస్ సర్జన్లు వంటి ప్రతిభావంతమైన డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు అందుబాటులో ఉన్నారని కొనియాడారు. డాక్టర్లు రాసిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం రోగులందరికీ మందులు అందజేయాలని, ఏ ఒక్కరికీ 'మందులు లేవు' అని చెప్పొద్దని సిబ్బందిని ఆదేశించారు. మందులు, వైద్య సేవలు మెరుగ్గా ఉండటంతో పేదవాళ్లతో పాటు మధ్యతరగతి, ధనవంతులు కూడా ప్రభుత్వ ఆసుపత్రికే వస్తున్నారని తెలిపారు. రానున్న రెండు నెలల్లో ఆసుపత్రిలో ఓపీ సంఖ్యను మరింత పెంచి, వైద్య సేవలను రెట్టింపు చేయాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రి కమిటీ మరియు పాపారెడ్డి వెంకటరెడ్డి సహకారంతో వైద్యులకు, సిబ్బందికి కావాల్సిన పూర్తి మద్దతును అందిస్తామని ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు హామీ ఇచ్చారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా రైల్వే కోచ్ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బి.ఎన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 21)

ఒంగోలు రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులు కి రైల్వే కోచ్ ఏర్పాటుచేసి ప్రయాణికులకు అల్పాహారంతో పాటు వారి కావలసినటువంటి ఆహార పదార్థాలను అందిస్తున్న శ్రీ దుర్గా రైల్వే కోచ్ ఆహ్లాదాన్నిస్తుందని ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు లు అన్నారు. ఒంగోలు రైల్వే స్టేషన్ లో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా రైల్వే కోచ్ రెస్టారెంట్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో వారు పాల్గొన్నారు. పెద్దపెద్ద సిటీలో రైల్వే కోచ్ రెస్టారెంట్ ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని రకాల ఆహార పదార్థాలు అందిస్తూ రైలులోనే మనం తిన్నట్లుగా అనిపించే విధంగా కోచ్‌లో ఉంటుంది అని, అలాగే ఒంగోలు రైల్వే స్టేషన్లో రైల్వే కోచ్ రెస్టారెంట్ ఏర్పాటు చేశారని రెండు సంవత్సరాల నుంచి ఈ రెస్టారెంట్ నడుస్తుందన్నారు. రెస్టారెంట్ బాగా అభివృద్ధి చెందాలని ప్రయాణికులకు నాణ్యమైన ఆహారం పదార్థాలు అందించి ప్రయాణికుల మన్ననలు పొందాలన్నారు. నిర్వహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఉడా బోర్డు చైర్మన్ షేక్ రియాజ్, శ్రీ దుర్గా రైల్వే కోచ్ రెస్టారెంట్ నిర్వాహకులు బుజ్జి, శ్రీనివాసరాలను అభినందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ 24/7 అందుబాటులో ఉంటుందని, నాణ్యమైన ఆహారాన్ని మంచి రుచితో అందిస్తున్నామన్నారు.





## వ్యవసాయయాంత్రీకరణ పథకం దరఖాస్తు గడువు 24కు పెంపు

### వ్యవసాయ అధికారిని పి జోష్నాదేవి



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 21)

మండలంలోని రైతు సోదరులకు ఆధునిక సాగు పరికరాలను అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం(2025-26)సంవత్సరానికి గాను దరఖాస్తు గడువును పొడిగించారని, అర్హులైన రైతులు ఆన్‌లైన్‌లో నమోదు లేదా దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని మండల వ్యవసాయ అధికారిణి పి జోష్నాదేవి పాత్రికేయులకు తెలియజేశారు. మండలంలోని రైతు సోదరులందరూ ఈ అదనపు సమయాన్ని ఉపయోగించుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల రైతులకు ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. కావున పైన తెలిపిన వర్గాలకు చెందిన రైతులు ఏ మాత్రం జాప్యం చేయకుండా వారికి కేటాయించిన నిధులను తప్పనిసరిగా, పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని వ్యవసాయ అధికారిని ప్రత్యేకంగా సూచించడం జరిగింది. రాయితీ పై వ్యవసాయ యంత్రాలు, పరికరాలను పొందాలనుకునే రైతుసోదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరింది.

## అడిషనల్ ఎస్పీగా డాక్టర్ టిడి యశ్వంత్ కు పదోన్నతి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 21)

డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా పనిచేస్తున్న తంగిరాల దత్త యశ్వంత్‌కు అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) గా పదోన్నతి లభించింది. ఈ మేరకు రాష్ట్ర హోమ్ శాఖ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన తొలుత చిత్తూరు జిల్లా పుత్తూరు సబ్ డివిజన్ డిఎస్పీ గాను, అనంతరం పుట్టపర్తి, తిరుపతి,జమ్మలమడుగు సబ్ డివిజన్‌లలో డిఎస్పీ గా సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వర్తించారు. అలాగే ఈయన పనిచేసిన అన్ని సబ్ డివిజన్ లు రాయలసీమ ప్రాంతాల్లోనే ఉండడం విశేషం. ఈయన చిత్తూరు జిల్లాలో పని చేసిన సమయంలో అక్రమంగా తరలిస్తున్న ఎర్ర చందనం స్మగ్లర్లను సమయ స్ఫూర్తితో పట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర హోమ్ శాఖ ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు అందాయి. ఈయన పనిచేసిన అన్ని ఏరియాల్లో ప్రజల నుండి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు.అలాగే నిజాయితీ గల అధికారిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యాలయంలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఈయన సిఎం కార్యాలయంలో సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వర్తిస్తుండడంతో పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి ప్రశంసలు సైతం పొందినట్లు తెలుస్తోంది. ఏఎస్పీగా పదోన్నతి పొందిన డాక్టర్ యశ్వంత్ మార్కాపురం పట్టణానికి చెందిన జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత తంగిరాల నాగ జగన్నాథం, మండల విద్యాశాఖ అధికారిణి శార్వాణి దంపతుల కుమారుడు అనే విషయం అందరికి తెలిసిందే. ఏఎస్పీ గా పదోన్నతి పొందిన సందర్భంగా టి దత్త యశ్వంత్‌కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## శ్రీ పట్టాభిరామస్వామి దేవస్థానం నూతనపాలకవర్గ నియామకం

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 21)

మండల కేంద్రమైన తర్లుపాడులో వేంచేసి ఉన్న శ్రీ పట్టాభి రామస్వామి దేవస్థానం కార్యక్రమాలన్నింటినీ గతంలో కేవలం ఒక ధర్మకర్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగేది. ప్రస్తుతం ఆలయంలో శ్రీ పట్టాభిరామస్వామి మహోత్సవాలు ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించాలన్న దృఢమైన సంకల్పంతో ఆలయ అనువంశిక ధర్మకర్త నేరెళ్ల కుమార్ ఆధ్వర్యంలో మరికొందరు దైవభక్తిపరులైన, ఉత్సాహవంతులైన ఆర్యవైశ్య యువకులను ఆలయ నూతన పాలకవర్గంగా అందరి సమక్షంలో నియామకం జరిగినట్లు అధ్యక్ష కార్యదర్శులు కసెట్టి వెంకట జగన్‌బాబు, గాదంశెట్టి శేషగిరిరావులు తెలియజేశారు. పాలకవర్గ ఆ లయ గౌరవ అధ్యక్షులుగా నేరెళ్ల సాంబశివరావు, నూతనపాలకవర్గ అధ్యక్షులుగా కశెట్టి వెంకట జగన్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా గాదంశెట్టి శేషగిరిరావు, కోశాధికారిగా నేరెళ్ల జనార్థన్‌రావు, ఉపాధ్యక్షులుగా పోలేపల్లి జనార్దన్‌రావు, పెరుమాళ్ళ బాల మోహన్రావు, దోగిపర్తి మల్లికార్జునరావు, జవ్వాజి వెంకటేశ్వర్లు, సహాయక కార్యదర్శులుగా చినమన గొండ శ్రీనివాసులు, దోగిపర్తి హరిబాబు, వాగిచర్ల మోహన్‌రావు, చెక్క బాలరంగం, చినమనగొండ సుబ్రహ్మణ్యం, జవ్వాజి జనార్థన్‌రావు, ఈసీ మెంబర్లుగా నేరెళ్ల రాధాకృష్ణ, గాదంశెట్టి సుబ్బారావు, గునిపూడి వెంకటేశ్వర్లు, ఉదయగిరి సురేంద్రబాబు, నేరెళ్ల నగేష్ బాబు, మంచికంటి మురళీకృష్ణ మూర్తి, చెక్క చెన్న కిషోర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరందరూ సంయుక్తంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా దైవకార్యక్రమాల్లో దైవభక్తిని చాటుకుంటూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# దళిత డాక్టర్‌ని పొట్టనపెట్టుకున్న ఘనుడు వైఎస్ జగన్

### డాక్టర్ సుధాకర్‌కి ఘన నివాళులర్పించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 21)

దళిత వైద్యుడు, దివంగత డాక్టర్ సుధాకర్ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా ఈపూరు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఘన నివాళులు అర్పించారు. దివంగత దళిత వైద్యులు సుధాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో రోగుల ప్రాణాలు కాపాడేందుకు, వైద్యుల రక్షణ కోసం పీపీఈ కిట్లు అడిగిన ఒక దళిత మేధావిని గత పాలకులు అన్యాయంగా వీధుల్లోకి లాగి, చేతులకు బేడీలు వేసి, పిచ్చివాడిగా ముద్ర వేసి తీవ్ర మానసిక క్షోభకు గురిచేశారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలపై జరిగిన ఈ నిరంకుశ అణచివేత వల్లే డాక్టర్ సుధాకర్ అకాల మరణం చెందారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, ప్రస్తుత కూటమి ప్రభుత్వం దళితులకు, వెనుకబడిన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సుధాకర్ కుటుంబానికి పూర్తి రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ నివాళి కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు.స్థానిక కూటమి నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మార్కాపురం చెరువులో పడి మహిళ మృతి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 21)

మార్కాపురం జిల్లా కేంద్రంలోని చెరువులోపడి ఓ మహిళ మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తర్లుబాడు మండలం గానుగపెంట గ్రామానికి చెందిన సయ్యద్ సమీరా (18) కుటుంబ పెద్దలు పనిచేయడం లేదని అనడంతో మనస్థాపానికి గురై మార్కాపురం చెరువులోకి దూకి చనిపోవడం జరిగింది. పోలీస్‌లు మృతదేహాన్ని జిల్లా హాస్పటల్‌కి తరలించి పోస్టుమార్టం పంపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 23, 24 తేదీలలో గుంటూరులో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం

### 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి ప్రగతిశీల మహిళా సంఘం మండల కార్యదర్శి చలంచర్ల యశోద రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 21)

2026 మే 23 24 తేదీల్లో గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపం లో జరుగు ప్రగతిశీల మహిళా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం ఉలవపాడు మండల కార్యదర్శికామ్రేడ్ చలంచర్ల యశోద పిలుపునిచ్చారు. గురువారం కరేడు పంచాయతీ బాల కోటయ్య సంఘంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. మహ త్తర సాయిధ తెలంగాణ పోరాటం, నక్సల్ బరి, విరోచిత శ్రీకాకుళ గిరిజన రితాంగ పోరాటాల స్ఫూర్తితో 1974లో ఉస్మానియా యూనివర్సిటీలో ప్రగతిశీల మహిళా సంఘం ఆవిర్భవించిందన్నారు. శ్రామిక మహిళలు కుల అణిచివేతకు, లింగ వివక్షతకు, పని ప్రదేశాలలో లైంగిక హింసలకు, దాడులకు గురవుతున్నారని, శ్రామిక మహిళలు శ్రమ దోపిడి నుంచి విముక్తి కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలోనే గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను రూపించుకోవడానికి సంస్థను నిర్మాణపరంగా బలోపితం చేసుకోవటానికి మే 23, 24 తేదీల్లో గుంటూరులో జరుగుతున్న ఈ మహాసభలను జయప్రదం చేయాలని శ్రామిక మహిళలకు చలంచర్ల యశోద పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలూరు శివపార్వతి, చలంచర్ల కుమారి, పద్మ, నంబూరి కుమారి, తెలపల బాలకోటమ్మ, వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

### 32 మందికి రూ.23.2 లక్షల విలువైన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 21)

పేదలకు ఆరోగ్య భద్రతే ప్రధాన లక్ష్యంగా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేనిపక్షంలో సిఎంఆర్ఎఫ్ పథకం ఆదుకుంటుందని అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో కందుకూరు అర్బన్, రూరల్ పరిధిలోని 32 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే నాగేశ్వరావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. కందుకూరు అర్బన్ పరిధిలో 16 మందికి రూ.15,35,451లు, రూరల్ మండల పరిధిలో 16 మందికి రూ.7,84,993ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఒకరికో ఇద్దరికో తప్ప సీఎంఆర్ఎఫ్ నిధులు పెద్దగా ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. కందుకూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 1313 మందికి రూ.10.42 కోట్ల రూపాయల సహాయాలు అందించటం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆపరేషన్ల కోసం కేవలం 24 గంటల్లోనే ఎల్ఓసి లెటర్లు అందిస్తున్నట్లు చెప్పారు. వైసిపి, కూటమి ప్రభుత్వాలలో ప్రజలను ఆదుకుంటున్నది ఎవరో ప్రతి ఒక్కరూ గమనించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ డబ్బులు తమ కుటుంబాలకు ఎంతో ఆసరాగా ఉంటాయని, తమలాంటి పేదల పట్ల ఇంత శ్రద్ధ చూపిస్తున్న ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని లబ్ధిదారులు దీవించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, నాయకులు బైరపునేని కోటయ్య, రావుల రవి, కాకుమాని ప్రవీణ్, షేక్ షరీఫ్, మణికే మాల్యాద్రి, మచ్చా మనోహర్, దార్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.





# జడా రసూల్ హత్య కేసులో దేశం అగ్రకుల హంతకులను అరెస్టు చేయించాలి

### రసూల్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, రిలీఫ్ మంజూరు చేయాలి
### హత్య కేసు ప్రధాన నిందితుడైన
### సివిల్ సప్లై డిటి శ్రీనివాసులను సర్వీసు నుండి తొలగించాలి
### నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌ని కోరిన దళిత నేత నీలం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 21)

జడా రసూల్‌ను మాదిగ కులస్తుని హత్య చేసిన అగ్రకుల తెలుగుదేశం అంతకుముఠా ను అరెస్టు చేయించాలని దళిత పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్‌రావు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లను డిమాండ్ చేశారు. గురువారం నెల్లూరు కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ ను కలిసి ఈనెల 15వ తేదీన కొండాపురం మండలం గానుగ పంటలో జరిగిన హత్యను విచారించి ఎఫ్ఐఆర్ కాపీ చూపించారు. జడా రసూల్ ను కారుతో ఢీ కొట్టి కర్రలతో కొట్టి హత్య చేసి కేసును మాఫీ చేయటానికి సమీపంలోని నేల బావిలో వేశారని తెలిపారు. కానీ సంఘటనా స్థలానికి వచ్చి విచారించకున్న కొండాపురం ఎస్ఐ మాల్యాద్రి, కలిగిరి సీఐ సుబ్బారావులు హత్య జరిగిందని నిర్ధారించుకున్న తరవాత కూడా అనుమానాస్పద మరణంగా బిఎన్ఎస్ 194 సెక్షన్ వేసారన్నారు. తర్వాత బాధితుల ఆందోళనతో శవపంచనామాలలో ఉన్న గాయాలను బట్టి హత్య, ఎస్సీ, ఎస్టీ సెక్షన్లు గా మార్చారన్నారు. కానీ రసూల్ హత్య కేసుని మాఫీ చేయటానికి సాక్షాధారాలను మాయం చేయడానికి శవాన్ని బావిలో పడవేస్తే బిఎన్ఎస్ 238 సెక్షన్ సాక్షాధారాలు మాయం లేదా నాశనం చేయడానికి చేసిన సెక్షన్ ఇంకా వేయలేదన్నారు. ఈ నెల 17వ తేదీన నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత, ఏఎస్పి దీక్ష బాధిత కుటుంబాన్ని పరామర్శించి వెళ్ళారే కానీ అగ్రకుల తెలుగుదేశం కమ్మ హంతక ముఠాను ఇప్పటివరకు అరెస్టు చేయలేదన్నారు. కొమ్మి గ్రామానికి చెందిన వింజమూర్ సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ పత్తిపాటి శ్రీనివాసులు అతని కొడుకు సీమేంద్ర, మరో పదిమంది కమ్మ కుల కండకావరంతో అధికార తెలుగుదేశం అండతో రసూల్‌ను చంపి హజరత్తేయ పై అత్యాయత్నం చేశారన్నారు. ఉదయగిరి తెలుగుదేశం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అండతో కేసు నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారుగా ఉండి మాదిగ జడ రసూల్ హజరత్తయ్య పై హత్యయత్నం చేసిన రెవెన్యూ ఉద్యోగి పత్తిపాటి శ్రీనివాసులును సర్వీసు నుండి తొలగించాలని నీలం నాగేందర్‌రావు జాయింట్ కలెక్టర్ ని డిమాండ్ చేశారు. ముద్దాయిల అరెస్టు పై తాము జిల్లా ఎస్పీతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని కావలి ఆర్డీవోతో విచారణ జరిపించి బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా రావలసిన పునరావాసం కల్పిస్తామని నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు దళిత నాయకులు నీలం నాగేంద్రరావుకు తెలిపారు. జాయింట్ కలెక్టర్‌ను కలిసిన వారిలో దళిత సామాజిక వేదిక కన్వీనర్ పాలేటి కోటేశ్వరరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ధార అంజయ్య, మాదిగ పరిరక్షణ సమితి కన్వీనర్ పత్రా బంగారం, బొమ్మల వంశీ, మాల సభ కన్వీనర్ మేడికొండ మురళి, తదితరులు ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com